వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 12
పేజీలు : 08 | వెల: రూ.5/-
శుక్రవారం
సెప్టెంబర్ 20, 2024
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




8లో..

## త్వరలో కేటీఆర్ వరంగల్ పర్యటన

- బీసీ డిక్లరేషన్ అమలు కోసం పోరాటం
- పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశం

# శ్రీవారి లడ్డూ కల్తీ

- దోషులను ఉరితీయాల్సిందే !
- జంతువుల కొవ్వుతో తయారీ
- దేశవ్యాప్తంగా సంచలనం..
- కోట్ల భక్తుల గుండెలను రగిలిస్తున్న అంశం
- మండిపడుతున్న బీజేపీ, హిందూ సమాజం
- తక్షణ నివేదికకు ఆదేశాలు

తిరుమల అంటే కలియుగ వైకుంఠం.. జీవితంలో ఒక్కసారైనా వెళ్లాలనుకునే వారు కోట్లాదిమంది ఉంటారు. ఇక నెలరోజులకోమారు వెళ్లేవారు కూడా ఉంటారు. ప్రత్యక్ష దైవాన్ని చూసి తమ గోడు వెళ్లబోసుకునేవారు కోటాను కోట్ల మంది. తిరుమలలో స్వామి దర్శనం ఒక ఎత్తయితే.. స్వామివారి ప్రసాదం మరో ఎత్తు. లడ్డూ ప్రసాదం తింటేనే స్వామి అనుగ్రహం కలిగిందన్న అనుభూతి పొందుతాడు. ఇలా లడ్డూ ఎన్నో ఏళ్లుగా భక్తుల జీవితంలో భాగమయ్యింది. లడ్డూను కించిత్ కూడా కిందపడకుండా తొక్కుళ్లలో పడకుండా పరమ పవిత్రంగా చూస్తారు. స్వామి లడ్డూ కోసం నానా తంటాలు పడి సంపాదిస్తారు. మరో లడ్డూ కావాలంటూ కాళ్లావేళ్లా పడతారు. మంచి ఆవునెయ్యితో తయారు చేసినది కావడం వల్ల తిరుమల గిరులు లడ్డూ వాసనలు వెదజల్లుతాయి. తిరుమల వెళ్లి వచ్చిన వారు తమ ఇరుగుపొరుగు, బంధువులకు లడ్డూ అందచేయడం ఆనవాయితీ. అలాంటి లడ్డూ కల్తీ అయ్యిందన్న వార్త ఇప్పుడు భక్తుల గుండెలను దహించి వేస్తోంది.

- వరంగల్ వాయిస్, ప్రత్యేక ప్రతినిధి



వివరాలు2లో..





## వారెవ్వా..

### పుష్ప.. పుష్పరాజ్, తగ్గేదే లే

- సినిమా లెవెలెల్లో గంజాయి స్మగ్లింగ్
- గంజాయి స్మగ్లర్ అరెస్ట్
- భారీగా పట్టుబడిన గంజాయి
- యాంటీ డ్రగ్స్ వరంగల్ విభాగం పోలీసుల చొరవ
- రూ.85 లక్షల విలువ గల 338 కిలోల గంజాయి, ట్రాక్టర్ పోలీసులు స్వాధీనం
- పోలీస్ సిబ్బందిని ప్రశంసించిన సీపీ అంబర్ కిషోర్ ఝా

2లో..

## బాల వికాస సేవలు అభినందనీయం



8లో..

కాజీపేటలో నేషనల్ లెవల్ వర్క్ షాప్

ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ కడియం కావ్య



8లో..

## పోతన ట్రాన్స్ ఫర్ స్టేషన్ అందుబాటులోకి రావాలి

- నగర మేయర్ గుండు సుధారాణి
- వాహనాల నిర్వహణ, శానిటేషన్ అధికారులతో సమీక్ష

# శ్రీవారి లడ్డూ కల్తీ..




- దోషులను ఉరితీయాల్సిందే !
- జంతువుల కొవ్వుతో తయారీ
- దేశవ్యాప్తంగా సంచలనం..
- కోట్ల భక్తుల గుండెలను రగిలిస్తున్న అంశం
- మండిపతున్న బీజేపీ, హిందూ సమాజం
- తక్షణ నివేదికకు ఆదేశాలు

**వరంగల్ వాయిస్, ప్రత్యేక ప్రతినిధి :** తిరుమల అంటే కలియుగ వైకుంఠం.. జీవితంలో ఒక్కసారైనా వెళ్లాలనుకునే వారు కోట్లాదిమంది ఉంటారు. ఇక నెలరోజులకోమారు వెళ్లేవారు కూడా ఉంటారు. ప్రత్యక్ష దైవాన్ని చూసి తమ గోడు వెళ్లబోసుకునేవారు కోటాను కోట్ల మంది. తిరుమలలో స్వామి దర్శనం ఒక ఎత్తయితే.. స్వామివారి ప్రసాదం మరో ఎత్తు. లడ్డూ ప్రసాదం తింటేనే స్వామి అనుగ్రహం కలిగిందన్న అనుభూతి పొందుతాడు. ఇలా లడ్డూ ఎన్నో ఏళ్లుగా భక్తుల జీవితంలో భాగమయ్యింది. లడ్డూను కించిత్ కూడా కిందపడకుండా తొక్కుళ్లలో పడకుండా పరమ పవిత్రంగా చూస్తారు. స్వామి లడ్డూ కోసం నానా తంటాలు పడి సంపాదిస్తారు. మరో లడ్డూ కావాలంటూ కాళ్లావేళ్లా పడతారు. మంచి ఆవునెయ్యితో తయారు చేసినది కావడం వల్ల తిరుమల గిరులు లడ్డూ వాసనలు వెదజల్లుతాయి. తిరుమల వెళ్లి వచ్చిన వారు తమ ఇరుగుపొరుగు, బంధువులకు లడ్డూ అందచేయడం ఆనవాయితీ. అలాంటి లడ్డూ కల్తీ అయ్యిందన్న వార్త ఇప్పుడు భక్తుల గుండెలను దహించి వేస్తోంది.

తిరుమల భక్తుల జీవితంలో పెనవేసుకున్న సెంటిమెంట్. దీనిని ఎవరూ కాదనలేరు. జంతువుల కొవ్వుతో చేసిందన్న వార్త రగిలించవేస్తోంది. నాన్ హిందువుల పెత్తనంలో తిరుమల బోర్డు భ్రష్టు పట్టిందనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. వైవీ సుబ్బారెడ్డి కావచ్చు.. భూమన కరుణాకర్ రెడ్డి కావచ్చు.. ఇద్దరూ హిందూ మతావలంబకులు కారు. కానీ ప్రభుత్వం తమదే కావడంతో జగన్ తన తాబేదార్లను టిటిడి ఛైర్మన్లుగా నియమించారు. నిజానికి తిరుమలలో అన్యమతస్థులకు స్థానం లేదు. అయినా జగన్ సాహసం చేసి చైర్మన్ పదవిని కట్టబెట్టారు. చంద్రబాబు కావచ్చు.. అంతకుముందు ఎన్టీఆర్ కావచ్చు.. వారి కాలంలో ఇలా ఎప్పుడూ జరగలేదు. అందుకే కాసులకు కక్కుర్తిపడి అడ్డగోలుగా పేరూఊరులేని కంపెనీలకు నెయ్యి ఆర్డర్ ఇచ్చారు. దీంతో తిరుమల లడ్డూ కల్తీ జరిగిందన్న వార్త కోట్లాదిమంది భక్తుల గుండెలను రగిలించేస్తోంది. అంతేకాదు శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదం కల్తీ అంశం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. కోట్లాది మంది హిందువుల మనోభావాలతో ముడిపడిన అంశం కావడంతో లడ్డూ ప్రత్యేకతలపై విస్తృత చర్చ జరుగుతోంది.

## అత్యంత పవిత్రమైంది శ్రీవారి లడ్డూ..

శ్రీవారి లడ్డూ అత్యంత పవిత్రమైనది. లడ్డూకు ఓ ప్రత్యేకత ఉంది. ప్రపంచంలో మరెవరూ అలాంటి లడ్డూను తయారు చేయరు.. చేయలేరు కూడా. అంతటి మహిమ కూడా దీనికి ఉంది. తిరుమల లడ్డూకు 2014లో జీఐ స్టేటస్ వచ్చింది. జియోగ్రాఫికల్ ఐడెంటిఫికేన్ అంటే భౌగోళిక గుర్తింపు ప్రపంచ వాణిజ్య సంస్థ ఇస్తుంది. తమ సభ్యదేశాలు తమ దేశాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన ఆహార ఉత్పత్తులు, చేనేత కళలు, వస్తువులు, వంటలకు భౌగోళిక గుర్తింపు ఇచ్చేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకుంది. ఒక ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపు సాధించిన వాటికి భౌగోళిక గుర్తింపు జారీ చేస్తారు. జీఐ గుర్తింపు పొందిన వస్తువులు, ఆహార పదార్థాలను ఆయా గుర్తింపు పొందిన సంస్థలు, వ్యక్తులు మాత్రమే వినియోగించాల్సి ఉంటుంది. ఇతరులు వినియోగిస్తే సివిల్, క్రిమినల్ కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకునే వెసులుబాటు ఉంటుంది. అందుకే తిరుమల లడ్డూను టీటీడీ తప్ప మరెవరూ తయారు చేసే అవకాశం లేదు.





## నాణ్యతపై అసంతృప్తి..

తిరుమల లడ్డూనూ తిరులకు వచ్చే ప్రతి భక్తుడు తన బంధు మిత్రుల కోసం.. కార్యాలయాల్లో సహచరుల కోసం తీసుకెళ్తూంటారు. అందుకే ప్రతి భక్తుడు సగటున నాలుగైదు లడ్డూలు తీసుకుంటాడు. ఇలా భక్తులు కొండపైకి యాభై, అరవై వేల మంది వచ్చినా రోజుకు మూడు లక్షల లడ్డూలను పోటులో తయారు చేస్తారు. వాటిని భక్తులకు పంపిణీ చేస్తారు. అందువల్ల పోటులో అత్యంత నిష్ఠతో తయారీదారులు పని చేస్తూంటారు. తిరుమలలో ఒక్క లడ్డూ టర్నోవరే దాదాపుగా ఐదు వందల కోట్ల వరకూ ఉంటుంది. దర్శనం చేసుకునే ప్రతి ఒక్కరికి ఉచిత లడ్డూ ఇస్తారు. తక్కువ ధరకు ఇస్తారు. అదనంగా కావాలంటే ఒక్కో లడ్డూకు రూ. యాభై చెల్లించాల్సి ఉంటుంది. తిరుపతి లడ్డూ బరువు ఖచ్చితంగా 175 గ్రాములు ఉంటుంది. ఈ లడ్డూ నాణ్యతపై వయసు మళ్లిన వారు చెబుతారు. తిరుపతికి క్రమం తప్పకుండా వెళ్లేవారిలో చాలా మంది పెద్దలు లడ్డూ నాణ్యతపై ఎంతో గొప్పగా చెబుతారు. అయితే రానురాను నాణ్యత తగ్గిపోతుందని అసంతృప్తి వ్యక్తం చేస్తూ వస్తూంటారు. ఇప్పుడు లడ్డూ నెయ్యిని ఏకంగా కల్తీగా తయారు చేస్తున్నారని తేలడంతో.. కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి.

జంతువుల కొవ్వుతో తయారీపై ఫైర్..

తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వును వినియోగించారన్న వార్తలు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారాయి. తరవాత ఇప్పుడు దేశమే కాదు ప్రపంచవ్యాప్తంగా ఇది దహించివేస్తోంది. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న బటర్ ఆయిల్‌తో లడ్డూ ప్రసాదం తయారు చేశారని సంచలన ఆరోపణలు వచ్చాయి. తిరుమలలో మాజీ ఈవో ధర్మారెడ్డి వచ్చాకే నెయ్యి గోల్‌మాల్ జరిగిందని విమర్శలు వచ్చాయి. బటర్ ఆయిల్‌లో గేదె, ఆవు, జంతువుల నెయ్యి కలిసి ఉంటుంది. బటర్ ఆయిల్‌తో తిరుమల లడ్డు ప్రసాదం తయారు చేశారు. ఆవు నెయ్యి కాకపోవడంతో లడ్డు నాణ్యత పూర్తిగా తగ్గిపోయింది. కమీషన్ల కోసం కక్కుర్తిపడి, భక్తుల మనోభావాలను దెబ్బతీశారని విమర్శలు వెల్లువెత్తాయి.

## దోషులను కఠినంగా శిక్షించాలి..

మరోవైపు తిరుమల లడ్డూకు నెయ్యి సరఫరా చేసే సరఫరాదారుల్లో ఒకరు కల్తీ నెయ్యిని సరఫరా చేస్తున్నట్టు టీటీడీ ఈ ఏడాది జూలైలో అధికారికంగా వెల్లడించింది. తిరుమల లడ్డూకు ప్రతీ రోజూ 300, 500 లీటర్ల నెయ్యిని వినియోగిస్తుంది టీటీడీ. టీటీడీ మార్కెటింగ్ విభాగం ద్వారా నెయ్యిని కొనుగోలు చేస్తోంది. ప్రతి 6 నెలలకొకసారి టెండర్లు పిలిచి ఈ ప్రోక్యూర్‌మెంట్ ద్వారా నెయ్యిని సమకూర్చుకుంటుంది. నెయ్యి నాణ్యతను పరీక్షించేందుకు ల్యాబ్ కూడా తిరుమలలోనే ఉంది. అయినా కల్తీ జరిగిందన్న అంశం భక్తులను ఆందోళనకు గురిచేస్తోంది. కమీషన్ల కోసం తక్కువ ధరకు నాసిరకం నెయ్యి కొనుగోలు చేస్తుందంటూ టీటీడీపై ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ అంశంపై నిజంగానే చర్చ జరగాలి. నిజాలు వెలికితీయాలి. ఇది జాతీయ సమస్యగా గుర్తించి దోషులను కఠినంగా శిక్షించాలి. కాదుకాదు.. అవసరమైతే ఉరితీయాలి. దేవుడి వద్ద రాజకీయాలు చేసిన దగుల్బాజీలను ఉరితీయాల్సిందే.

## తక్షణ నివేదికకు ఆదేశించిన ఏపీ సీఎం

గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో నాణ్యతా లోపాలు, అపవిత్ర పదార్థాల వాడకంపై ఏపీ సీఎం చంద్రబాబు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. లడ్డూ తయారీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలపై వెంటనే సమగ్ర నివేదిక ఇవ్వాలని తితిదే ఈవోను ముఖ్యమంత్రి ఆదేశించారు. తిరుమల పవిత్రత కాపాడే విషయంలో ఆగమ, వైదిక, ధార్మిక పరిషత్‌లతో చర్చించి చర్యలు తీసుకుంటామని సీఎం ప్రకటించారు. భక్తుల విశ్వాసాలు, ఆలయ సాంప్రదాయాలను కాపాడతామని సీఎం చంద్రబాబు అన్నారు. ఇదిలావుంటే తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగంపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఆరా తీశారు. ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన నివేదిక ఇవ్వాలని కోరారు.

# వారెవ్వా..

## పుష్ప.. పుష్పరాజ్, తగ్గేదే లే

- సినిమా లెవెలెల్లో గంజాయి స్మగ్లింగ్
- గంజాయి స్మగ్లర్ అరెస్ట్
- భారీగా పట్టుబడిన గంజాయి
- యాంటీ డ్రగ్స్ వరంగల్ విభాగం పోలీసుల చొరవ
- రూ.85 లక్షల విలువ గల 338 కిలోల గంజాయి, ట్రాక్టర్ పోలీసులు స్వాధీనం
- పోలీస్ సిబ్బందిని ప్రశంసించిన సీపీ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్ వాయిస్, క్రైం :** అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమా దేశవ్యాప్తంగా ఎంత హిట్ అయిందో మనందరికి తెలిసిందే.. అందులో ఎర్ర చెందనం చెక్కల అక్రమ రవాణా ఎలా చేయవచ్చో.. అటవీ అధికారుల కళ్లు గప్పి స్మగ్లింగ్ ఎలా చేయాలో తెలివిగా పోలీసులను ఎలా బురిడీ కొట్టించవచ్చో చాల చక్కగా చూపించారు. బహుషా ఆ సీనిమాను స్ఫూర్తిగా తీసుకున్నట్టున్నారు ఈ గంజా అక్రమ రవాణా దారులు. మొత్తం సినిమాలో చూపించి నట్టుగా ట్రాక్టర్ లో స్మగ్లింగ్ చేయడానికి ప్రత్యేక ఏర్పాటు చేసి గంజాయి అక్రమ రవాణాకు పాలు పాడుతున్న ఓ ముఠా తాజా పోలీసులకు పట్టు పడ్డారు.. పోలీసులు తెలిపిని వివరాల ప్రకారం. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఒక గంజాయి స్మగ్లర్లను హసన్ పర్తి, తెలంగాణ యాంటీ డ్రగ్స్ వరంగల్ విభాగం పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేశారు. వీరి నుంచి పోలీసులు సుమారు రూ.85 లక్షల విలువ గల 338 కిలోల గంజాయితో పాటు గంజాయిని తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు కిలో లక్ష్మీనారాయణ (24), పాతకోట, వైరామవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. మరో నిందితుడు అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కిలో నారాయణ ఆదేశాల మేరకు నిందితుడు ఈ నెల 17న ఒడిషా రాష్ట్రం , చితరకొండ మండలంకు చెందిన నాటుగురు వద్ద మూడు వందల ముప్పై ఎనిమిది కిలోల గంజాయిని 96 ప్యాకేట్లుగా మార్చి, వాటి ఎవరికి అనుమానం రాకుండా ఉండేందుకు ట్రాక్టర్ ట్రాలీ అడుగు భాగంలో రహస్యం ఒక డబ్బాను ఏర్పాటు చేసిన అందులో గంజాయి ప్యాకేట్లను భద్రపర్చి వాటిని ట్రాక్టర్ లో ధారకొండ నుంచి కామా రెడ్డి జిల్లా, బికనూర్ మండలం వద్దకు, భద్రాచలం, ములుగు, హనుమకొండ, సిద్దిపేట మీదుగా చెరవసే క్రమంలో పోలీసులకు అందిన సమాచారం నిన్నటి రోజున పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు హసన్ పర్తి ఎస్ఐ దేవేందర్ రెడ్డి హసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో అనంతర సాగర్ క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా వస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు తనిఖీ చేయగా ట్రాలీ అడుగు భాగంలో రహస్యంగా ఏర్పాటు చేసిన డబ్బాలో గంజాయి ప్యాకెట్లను గుర్తించిన పోలీసులు గంజాయిని అక్రమ రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్ డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకోని విచారించగా నిందితుడు నేరాన్ని అంగీకరించాడు. నిందితుడుకి గంజాయి తీసుకు రమ్మని చెప్పిన వ్యక్తితో పాటు గంజాయిని





అందజేసిన వ్యక్తులు ఇరువురు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. గంజాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన తెలంగాణ యాంటీ డ్రగ్స్ వరంగల్ విభాగం ఏసీపీ సైదులు, కాజీపేట ఏసీపీ తిరుమల్ , తెలంగాణ యాంటీ డ్రగ్స్ వరంగల్ విభాగం ఇన్ స్పెక్టర్ సురేష్, హసన్ పర్తి ఇన్ స్పెక్టర్ చేరాలు, ఎస్ఐ దేవేందర్ రెడ్డి, రవితో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ మీడియా సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీలు దేవేందర్ రెడ్డి, నందిరాం నాయక్ పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలనీ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్, బుట్టి శ్యామ్ మాట్లాడుతూ బీసీ కుల గణన చేపట్టాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ బీసీ కుల గణన చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కల్లూరి పవన్, జిల్లా అధికార ప్రతినిధి బగ్గి రాజకుమార్, మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు నాయిని సరస్వతి, జిల్లా ఇట్ సెల్ఫ్ కార్యదర్శి ఆకుల విజయ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అధ్యక్షురాలు ఇమ్మడి ప్రసన్న, బీసీ నాయకులు బాబు, యాదవ్ సంఘం నాయకులు భిక్షమయ్య యాదవ్, కేయూ అధ్యక్షుడు ఆగపాటి రాజ్ కుమార్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వాహనాల పనితీరు, నిర్వహణ పరిశీలన




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా పరిధిలోని మహబూబాబాద్ సబ్‌డివిజన్ కు చెందిన పోలీస్ వాహనాల పనితీరు, నిర్వహణను మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ వాహనాలను నితరంతరంగా ప్రజాసేవలకు వినియోగించాల్సి ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మంచి కండిషన్ లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లను ఆదేశించారు. పోలీసు అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సొంత వాహనంలా మంచి కండిషన్‌లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజిన్ ఆయిల్, టైర్ల నిర్వహణ, ఉత్తమ ప్రమాణాలను పాటించుకుంటూ, డ్రైవర్లకు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించాలని తెలియజేశారు. డ్రైవర్స్ సైతం వారి ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు. నేత్ర పరీక్షలు చేయించుకోవాలన్నారు. వాహనాల ఆరోగ్యం, డ్రైవర్స్ ఆరోగ్యం ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ(ఎంటీఓ) సోములు, ఆర్ఐ అనిల్, డ్రైవర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత రైతులకు కుడా చైర్మన్ భరోసా



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం నేపథ్యంలో భూములు కోల్పోతున్న పైడిపల్లి, ఆరేపల్లి గ్రామాలకు చెందిన పలువురు రైతులు శుక్రవారం హనుమకొండలోని కుడా కార్యాలయంలో చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని కలిసి వారి సమస్యలను విన్నవించుకొని వినతి పత్రాన్ని అందచేశారు. వారి సమస్యలకు సానుకూలంగా స్పందించి తగిన న్యాయం చేస్తానని రైతులకు భరోసా ఇచ్చారు.

# విద్యా, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు

### కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**వరంగల్ వాయిస్, మరిపెడ :** విద్యా, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని చిన్నగూడూరు మండల కేంద్రంలోని కస్తూర్బా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ హైస్కూల్, అంగన్వాడీ కేంద్రం, చిన్నగూడూరు -ఉగ్గంపల్లి మధ్యలో ఉన్న ఆకేర్ వాగు, మరిపెడ మండల కేంద్రంలోని కస్తూర్బా వసతి గృహం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించాలని, మెనూ ప్రకారం భోజనం వసతి కల్పించాలని, మరుగుదొడ్ల పరిశుభ్రత పాటించాలని, విద్యుత్ నిరంతరం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్స్ సరిచూసుకోవాలని, వసతి గృహాలలో డైనింగ్ హాల్స్, కిచెన్, స్టడీ రూమ్, శుభ్రత పాటించాలని, క్రమం తప్పకుండా షెడ్యూలు ప్రకారం పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థిని విద్యార్థుల యొక్క హెల్త్ ప్రొఫైల్ పరీక్షిస్తూ ఉండాలని సంబంధిత ప్రిన్సిపల్స్, వార్డెన్లను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్స్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించి, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, తదితర వైరల్ జర్వాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు వహించాలని సూచించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, ఇన్ పేషెంట్ లకు వైద్య సేవలు అందించాలని, తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, వైద్య పరీక్షలు నిర్వహించాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. పౌష్టిక ఆహారం లోపం కలిగిన సామ్ పిల్లలకి బాలామృతం, పౌష్టిక ఆహార పదార్థాలు అందించి మ్యామ్ లోకి తీసుకురావడానికి వైద్య ఆరోగ్యశాఖ, ఐసీడీఎస్ సిబ్బంది షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామాలు, మున్సిపల్ పరిధిలలో శానిటేషన్, ఫాంగింగ్, తడి చెత్త , పొడి చెత్త వేరు చేసి సెగ్రిగేషన్ చేయాలని, సీజనల్ వ్యాధులు రాకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సానిటేషన్ నిర్వహణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ, వసతి గృహాల తనిఖీలు, తదితర కార్యక్రమాలపై ప్రత్యేక అధికారులను నియమించి జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దుటకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళు_న్నామని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తొర్రూరు ఆర్డీవో నరసింహారావు, చిన్న గూడూరు, తహసీల్దార్ మహబూబ్ అలీ, ఎంపీడీవో రామారావు, మరిపెడ తహసీల్దార్ సైదులు, మరిపెడ మున్సిపల్ కమిషనర్ జి.వెంకటస్వామి, కేజీబీవీ ప్రిన్సిపల్ మాధవి, హరి సింగ్ రాథోడ్, మెడికల్ ఆఫీసర్ రవి నాయక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బీసీలకు జై కొట్టాల్సిందే..!

### రాష్ట్ర బీసీ నాయకుడు పులి రజనీకాంత్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీని బీసీ రాష్ట్ర నాయకుడు పులి రజనీకాంత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం హనుమకొండలోని బీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే సర్వేను నిక్కచ్చిగా చేయాలన్నారు. బీసీలను ఆయా వర్గాల ప్రజల ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులు కూడా వెలుగులోకి తీసుకువచ్చి అవకాశం ఇవ్వాలన్నారు. మనదేశంలో 60 శాతానికి పైగా ఉన్నటువంటి బీసీలకు ఎప్పుడు అన్యాయం జరుగుతుందని, అలా అన్యాయం జరగకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన విధంగా బీసీలకు న్యాయం చేయాలని, అదేవిధంగా త్వరలో ఏర్పాటు చేయబోయేటువంటి కార్పొరేషన్లలో కూడా బీసీ నాయకులకు రాష్ట్ర, జిల్లా స్థాయిలలో సముచిత స్థానం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కులగణన సర్వేతో విద్య, ఉద్యోగ రంగాలతో పాటు వారు సామాజికంగా, ఆర్థికంగా కూడా బలపడే అవకాశం ఉందన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం బీసీలు 51 శాతం ఉంటే ఇప్పుడు 60 శాతానికి పైగా ఉన్నారని, అసెంబ్లీ ఎన్నికల్లోను, శాసనమండలి ఎన్నికల్లోను బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దీన్ని దృష్టిలో ఉంచుకొని బీసీలకు సముచిత న్యాయం కల్పించి, నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు కల్పించాలని అన్నారు. బీసీ కులాల సంఖ్య వందల్లో ఉంటే కొన్ని కులాలకు మాత్రమే పెద్దపీట వేస్తున్నారని, అందరికి కూడా అవకాశం కల్పించడం లేదన్నారు. రిజర్వేషన్ల అమలుతో పాటు సంక్షేమ పథకాల అమల్లోనూ, బీసీ కులాలకే కీలక పాత్ర ఉందన్నారు. బీసీ కులాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. 2018లో పార్లమెంట్ సాక్షిగా రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ భారతదేశంలో రాబోయే జనగణలో కుల గణనకు తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దాన్ని పరిగణలోకి తీసుకొని కేంద్ర నామినేటెడ్ పదవుల్లో కూడా బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. బీసీలంతా ఐక్యతగా పనిచేసి, బీసీలంతా ఉద్యమంలా కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బుద్ధ వెంకన్న, గుండెకారి రంగారావు, రుద్రారపు రాజు, మహేష్ గౌడ్, రఘు, మహేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట వారసత్వం సీపీఐదే

### రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేష్



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** మండలంలోని ఇల్లంద గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవాల సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి అరెల్లి రవి అధ్యక్షత వహించగా సీపీఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే భాషామియా పతాకావిష్కరణ చేసిన అనంతరం సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేష్ మాట్లాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన సాయుధ పోరాటంలో 4500 మంది యువకిశోరాలు తమ ప్రాణాలను త్రుణప్రాయంగా పెట్టి 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచి దొరల, భూస్వాముల, పటేల్ పట్వారీ, పెత్తందారుల ఆగడాలను అరికట్టి తెలంగాణను విముక్తి చేసిన పార్టీ సీపీఐ అని అన్నారు. ఈ చరిత్ర తెలియని బీజేపీ, ఆర్ఎస్ఎస్ లాంటి పార్టీలు మతతత్వ ఉద్యమంగా చిత్రీకరించడం కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. అలాంటి ప్రయత్నాలను తెలంగాణ ప్రజలు ఏనాటికి నమ్మరని, తెలంగాణ సాయుధ పోరాటం అన్ని వర్గాల ఐక్యతతో సాగిన పోరాటమని, ఆ పోరాట చరిత్రను భావితరాలకు తెలిసే విధంగా పాఠ్యాంశాల్లో చేర్చాలని కోరారు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్మృతి చిహ్నాన్ని హైదరాబాదులో ఏర్పాటు చేయాలని, సాయుధ పోరాట అమరవీరుల విగ్రహాలను ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గన్నారపు రమేష్, సీపీఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్, గన్నరపు రమేష్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మియాపురం గోవర్ధన్, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి దామెర కృష్ణ, కడమంచి యాదగిరి, అక్బర్, సారయ్య, సాయిలు, యాకూబ్, తెలంగాణ ప్రజా నాట్య మండలి వారిచే విప్లవ గీతాలు ఆలపించారు.

# తల్లిదండ్రులు పిల్లలకు సమయం కేటాయించాలి

## అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్ పర్సన్ అనితా రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్ పర్సన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి హనుమకొండలోని న్యూలయోలా స్కూల్ పిల్లలకు గుడ్ టచ్.. బ్యాడ్ టచ్, మేనుషురల్ హైజినిన్‌పై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల చైర్మన్ తాడిశెట్టి క్రాంతి కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రులు సమయం కేటాయించాలని, పిల్లలను గొప్పగా పెంచడం కాదని, మంచి విలువలతో పెంచాలన్నారు. చిన్నతనం నుంచే క్రమశిక్షణతో పెంచాలని, అతి గారాబం చేయవద్దన్నారు. అడిగిన వన్ని కొనివ్వడం చేయకూడదని, ముఖ్యంగా సెల్ ఫోన్లకు పిల్లలు బానిసలుగా మారుతున్నారని, దీని పట్ల తలిదండ్రులు, ఉపాధ్యాయులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పాఠశాల అంటే విద్య మాత్రమే నేర్పించడం కాదని మంచి నడవడిక, క్రమశిక్షణ, మంచి విలువలు నేర్పించి దేశానికి మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉపాధ్యాయులపై ఉందని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. చిన్నతనం నుంచే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంటే ఏంటి, ఎలా గుర్తించాలి, అలాంటి సంఘటనలు ఎదురైనప్పుడు, అలాంటి వారి బారిన పడితే ఎలా తమని తాము రక్షణ పొందాలనే విషయాలను సూక్ష్మంగా ఉదాహరణలతో డాక్టర్ అనితా రెడ్డి పిల్లలకు వివరించి అవగాహన కల్పించారు. నెలసరి సమయంలో పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. ఇవన్నీ కూడా మాట్లాడుకునే అంశాలని, ముందు తల్లిదండ్రులు, పిల్లలు గుర్తించాలని తరచు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. క్రాంతి కుమార్, టీచర్స్, పిల్లలు పాల్గొన్నారు.

# కీటక జనిత వ్యాధులను నియంత్రించాలి

## డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ మామునూరులో గల పోలీస్ శిక్షణ కేంద్రంలో నమోదైన డెంగీ వ్యాధిగ్రస్తురాలిని పరీక్షించి వైద్యపరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ శిక్షణ కేంద్రంలో మున్సిపల్ సిబ్బంది సహకారంతో చేపడుతున్న ఆంటీ లార్వెల్ ఆపరేషన్, పైరిత్రం స్ప్రే పనులను పరిశీలించారు. అదేవిధంగా శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి శిక్షణార్థులకు వైద్య పరీక్షలు చేసి వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ మాట్లాడుతూ ప్రస్తుతం కాలానుగుణంగా సంభవిస్తున్న వ్యాధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని తద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉండాలని కోరారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది సహకారంతో సాయంత్రం వేళ ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మోహన్ సింగ్, పీటీసీ వైద్యాధికారి డాక్టర్ బి.సుధీర్, ఇంచార్జి ఏఎంఓ మాడిశెట్టి శ్రీనివాస్, హెచ్ఈఓ ఖాసీం, హెల్త్ సూపర్ వైజర్లు కలీం, శ్రీనివాస్, సదానందం, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాధులను కూల్చడం దుర్మార్గమైన చర్య

## ధర్నా చేస్తున్న పెద్దమ్మగడ్డ దళితులకు నాయిని మద్దతు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పెద్దమ్మగడ్డ దళితుల సమాధులను పరిరక్షించాలని ములుగు రోడ్డు పెద్దమ్మగడ్డ క్రాస్ రోడ్డు వద్ద ధర్నా చేస్తున్న దళితులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మద్దతు తెలిపారు. నిన్న ఎటువంటి అనుమతులు లేకుండా పెద్దమ్మగడ్డ దళితుల సమాధులను అధికారులు కూల్చి వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దళితుల సమాధులను కూల్చుతుంటే చోద్యం చూస్తూ కొందరు మద్దతుగా నిలవడం చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఎన్నో ఏళ్లుగా వారు తమ భూముల పత్రాలు ఉన్న నిరక్ష్యరాస్యత వలన మ్యుటేషన్ గాని, పట్టా చేసుకోవడం గాని చేయలేదన్నారు. ఇదే అదనుగా చేసుకుని కొందరు వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకుని అన్యాయంగా కూలగొట్టారు. ఈ మేరకు వారి ధర్నాకు మద్దతు తెలిపి దోషులను చట్టపరమైన చర్యలు తీసుకునేలా చేస్తానని హామీ ఇచ్చారు. నగరంలో లాండ్ ఆర్డర్ సమయ్య లేకుండా తగిన పరిష్కారం చూపేలా సీపీకి, రాష్ట్ర ముఖ్యమంత్రికి విషయం తెలియజేస్తానని అన్నారు.

# ప్రముఖ వ్యాపారి పబ్బ పుల్లయ్య మృతి



**వరంగల్ వాయిస్, జనగామ :** సుమారు ఆరు దశాబ్దాలుగా ఐరన్ వ్యాపారంలో ప్రముఖంగా రాణించిన పబ్బ పుల్లయ్య ఐరన్ మర్చంట్ ప్రొప్రైటర్ పబ్బ పుల్లయ్య (92) శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. గత కొన్ని నెలలుగా వృద్ధాప్య సమస్యలతో అస్వస్థతతో ఉన్న పుల్లయ్య శుక్రవారం తుది శ్వాస విడిచారు. ఒకనాటి జనగామ తాలూకా కేంద్రంలోని వ్యాపార కుటుంబాలలో డిగ్రీ పట్టా పొందిన తొలి యువకుడు పబ్బా పుల్లయ్య. ఆయన భార్య మూడు సంవత్సరాల క్రితమే మృతి చెందింది. దివంగత వ్యాపారవేత్తకు ఐదుగురు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. అందరూ తండ్రి మార్గంలో వాణిజ్య రంగంలో రాణించారు. పెద్ద కుమారుడు చనిపోగా, ఆయన కుమారుడు పబ్బ విజయ్, చంద్రశేఖర్, నాగేశ్వర్ రావు జనగామలో ఉండగా సాగర్, శ్రీనివాస్ హైదరాబాద్ లో స్థిరపడ్డారు. జనగామలో జరిగిన సామాజిక, ఆధ్యాత్మిక, సేవా రంగాలకు ఎవరు సారథ్యం వహించినా తన వంతు సహకారాన్ని అందించి ప్రోత్సహించిన దాత మరణానంతరం కూడా తన నేత్రాలను లయన్స్ నేత్ర దానం విభాగం చైర్మన్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ప్రేరణతో దానం చేసి ఇరువురికి కంటి చూపు కలిగించుటకు దోహదపడ్డ సేవా నిరతుడు పబ్బ పుల్లయ్య మృతి పట్ల పట్టణంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు వారి గృహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పితృ వియోగానికి గురైన ఐరన్ అండ్ పెయింట్స్ అసోషియేషన్ నాయకుడు, లయన్స్ క్లబ్ జిల్లా అదనపు కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్, ఆయన సోదరులకు ఓదార్పు పలుకుతూ పుర ప్రముఖులు సంతాపం ప్రకటించారు. ఓదార్పు పలికిన ప్రముఖులలో పూర్వ జిల్లా గవర్నర్లు డా. డి.లవకుమార్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ కన్న పరశు రాములు, కాసం అంజయ్య, కల్నల్ డా. మాచర్ల బిక్షపతి, ఛాంబర్ అధ్యక్షుడు పోకల లింగయ్య, పజ్జూరి గోపయ్య, జయహరి, లక్ష్మి నర్సయ్య, వై. సంజీవరెడ్డి, బజాజ్ కుటుంబ సభ్యులు, నాగబండి సుదర్శనం, రవీందర్, అల్లాడి ప్రభాకర్, జైన రమేశ్, ఐత శ్రీనివాస్ తదితరులున్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాలు అదుపులో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని హెడ్ కానిస్టేబుల్ బి.భాస్కర్ అన్నారు. శుక్రవారం హనుమకొండలోని బేబీ ఫైన్ హైస్కూల్‌లో షి టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ మాట్లాడుతూ బేబీ ఫైన్ హైస్కూల్ 100కి పైగా విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్ట్రాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు వివరాలు పంచుకోకుండా జాగ్రత్త వహించాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళలకు ఎవరి నుండైనా ఇబ్బందులకు గురైనప్పుడు కుటుంబ సభ్యులతో పంచుకోవాలని లేదా ధైర్యంగా షీ టీం ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని 8712685257, 8712685142, 8712685270 కి వాట్సాప్ ద్వారా కానీ నేరుగా ఫోన్ చేసి కానీ ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఫిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సల్మా తస్లిమా, విద్యార్థులు పాల్గొన్నారు.

# మానవత్వానికి మరో రూపమే అయిలి మారుతీ



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్ నగర్ లో గల వెంకటేశ్వర కాలనీకి చెందిన నిరుపేద ఆదివాసి పిల్లలు వేసుకున్న బట్టలు చినిగిపోవడంతో చలించిపోయిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలి మారుతీ ఆ పిల్లలందరినీ బట్టల షాప్ కు తీసుకెళ్లి పిల్లలకు నచ్చిన నూతన వస్త్రాలు, వారికి కొత్త చెప్పులు కొనిచ్చి మానవత్వానికి మరో రూపంగా నిలిచారు. నిరుపేద ఆదివాసి పిల్లలకు నూతన వస్త్రాలు, కొత్త చెప్పులు కొనివ్వడంతో వారి ముఖంలో చిరునవ్వులు వెల్లివిరిశాయి. దీంతో అయిలి మారుతీ సేవా గుణాన్ని ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రశంసిస్తున్నారు.

# విద్యార్థినిలకు డైరీల బహుకరణ



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినిలందరికీ శుక్రవారం ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, శ్రీ. శే సామల వీరేశం జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ చైర్మన్ సామల భిక్షపతి డైరీలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సామల భిక్షపతి మాట్లాడుతూ ఉపాధ్యాయులు రోజు సబ్జెక్టు వారీగా ఇచ్చే హోంవర్క్ లను శ్రద్ధగా రాసి డైరీలలో పేర్కొని విద్యార్థులు ఉపాధ్యాయులకు చూపించాలని, ఏమైనా రిమార్కు ఉంటే ఉపాధ్యాయులు డైరీలో రాస్తారని అన్నారు. అలాగే విద్యార్థినిలు క్రమశిక్షణతో బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తమ పాఠశాలకు ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయులు శేఖర్ బాబు, సుజాత, ఉమాదేవి, రేణుక, లక్ష్మీబాయి, కుమారస్వామి, కృష్ణవేణి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం

## దుండగులను కఠినంగా శిక్షించాలి



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మెదక్ జిల్లా శివంపేట మండలం కొంతన్ పల్లి గ్రామంలో గత రెండు రోజుల క్రితం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేశారు. తక్షణమే ఆ దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు చుట్టూ రక్షణ కవచం ఏర్పాటు చేయాలని రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

## కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి

### వైస్ చైర్మన్‌తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలన



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా)కు చెందిన అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి అన్నారు. శుక్రవారం వైస్ చైర్మన్/ బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడేతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ వైస్ చైర్మన్లు ఆగ్గలయ్య గుట్ట ప్రాంతంలో జైన గుట్ట ఆలయ ప్రాంతాన్ని పరిశీలించి ఆలయ ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. సరిగమప పార్క్ తో పాటు పద్మాక్షి ఆలయ ప్రాంతంలో గల అప్రోచ్ రోడ్డు పరిశీలించారు. ఈ సందర్భంగా వైస్ ఛైర్మెన్ మాట్లాడుతూ బతుకమ్మ పండగ దృష్ట్యా బతుకమ్మలను నిమజ్జనం చేయనున్న తరుణంలో కొలనులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను యుద్ధ ప్రాతిపాదికన తొలగించాలని అధికారుల్ని ఆదేశించారు. హంటర్ రోడ్డులోని డి కన్వెన్షన్ ప్రక్కన గల కుడాకు చెందిన ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. భద్రకాళి బండ్ పై నూతనం గా నిర్మిస్తున్న ఎంట్రెన్స్ లైటింగ్ ఏర్పాటు పనులను డి జోన్ లో కొనసాగుతున్న పనులను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కాకతీయ మ్యూజికల్ గార్డెన్ (కేఎంజీ)ను సందర్శించిన క్రమంలో గార్డెన్ ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఫౌంటెన్ ఏర్పాటుతో పాటు గ్రీనరీ పెంపొందించి ప్రారంభోత్సవానికి సిద్దం చేయాలన్నారు. భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాడ వీధుల పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, భద్రకాళి ఆలయ ఈఓ శేషు భారతి, కుడా ఏఈ సిద్ధార్థ నాయక్, భద్రకాళి ప్రధాన అర్చకులు శేషు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి రావాలని మంత్రి సురేఖకు ఆహ్వానం



**వరంగల్ వాయిస్,హైదరాబాద్ :** తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి సభ్యులు శుక్రవారం అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ఎంపీ, ఎమ్మెల్యేల కాలనీలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 24న రవీంద్రభారతిలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు బీసీ సామాజిక వర్గాల కార్పొరేషన్ చైర్మన్లకు నిర్వహించనున్న ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి రావాలని మంత్రి కొండా సురేఖను ఆహ్వానించారు. బీసీల అభివృద్ధికి, ఐక్యతకు తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి తరపున చేపట్టే కార్యక్రమాలకు మద్దతునివ్వాలని ఈ సందర్భంగా వారు మంత్రి సురేఖను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తరపున తనవంతు సహకారం అందిస్తానని మంత్రి కొండా సురేఖ వారికి హామీ ఇచ్చారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కుడా చైర్మన్, మున్సిపల్ కమిషనర్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని వరంగల్ కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, కుడా వైస్ చైర్మన్, మున్సిపల్ కమీషనర్ అశ్వినీ తానాజీ వాకడేలు సందర్శించారు. వీరి వెంట కుడా పీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీంరావు తదితరులున్నారు. ఆలయానికి విచ్చేసిన కుడా చైర్మన్, మున్సిపల్ కమిషనర్ ఆలయ ఈఓ శేషుభారతి, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు ఘనస్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం మహదాశీర్వచనం నిర్వహించి ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవాలయములో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మాడవీధుల నిర్మాణం పనుల పురోగతిని పరిశీలించారు.

# ఆర్టీఐ చట్టం మాత్రమే కాదు ప్రతీ పౌరుడి హక్కు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రజలే యజమానులుగా ప్రజలకు జవాబుదారీ తనంగా వహించాలని ప్రజాధికారులకు గుర్తు చేస్తూ ప్రతీ సామాన్యుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించే విధంగా ఏర్పాటై చట్ట సభల్లో ఆమోదం పొందిన చట్టమే సమాచార హక్కు చట్టమని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శిచంటి ముదిరాజ్ అన్నారు. సమాచార హక్కు చట్టం 2005 అనేది అధికారులు ప్రజాప్రతినిధులు బాధ్యతగా భావించే చట్టం మాత్రమే కాదు ప్రశ్నించే ప్రతి పౌరుని హక్కు ఈ చట్టాన్ని సక్రమంగా అమలు జరగడానికి మరియు పౌర సమాచార అధికారుల నిర్లక్ష్యానికి వారికీ శిక్షలు, జరిమానాలను విధించే విధంగా పొందుపరచడం జరిగింది. అంతేకాకుండా ఈ చట్టానికి అనుబంధంగా కొన్ని చట్టాలు సెక్షన్లు అమలయ్యే విధంగా ఇతర చట్టాలు కూడా ఉన్నాయి. వీటన్నింటిని మా యొక్క సంస్థ ద్వారా ప్రజలకు, యువతకు వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన సదస్సుల ద్వారా ఆలోచింపజేసే విధంగా ప్రశ్నించే విధంగా ఇది మా హక్కు అని గ్రహించే విధంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శిచంటి ముదిరాజ్ తెలిపారు.

# పౌష్టికాహార లోపం గల పిల్లలను గుర్తించాలి



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** పౌష్టికాహార లోపంతో ఉన్న పిల్లలను సకాలంలో గుర్తించడం ద్వారా వారు శారీరకంగా మానసికంగా ఎదిగేటట్లు చూడవచ్చని సీడీపీఓ మధురిమ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి, అంగన్వాడీ ఉపాధ్యాయులకు, ఆశా కార్యకర్తలకు కన్వర్జెన్సీ సమావేశంలో వారు మాట్లాడారు. ఐసీడీఎస్, వైద్య ఆరోగ్య శాఖకు సమన్వయంతో పని చేయాలన్నారు. వైద్యాధికారి డాక్టర్ సరోజ, ఎంపీడీఓ శ్రీవాణి, ఏసీడీపీఓ శ్రీదేవి, హేమలత, సీహెచ్ఓ భద్రయ్య, ఎంపిఓ శ్రీధర్, హెల్త్ సూపర్ వైజర్లు ప్రేమలత, సువార్త, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు రాధ, పారిజాతం, వైద్య సిబ్బంది, అంగన్ వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిషోర్ బాలికలకు పోషణ అవగాహన



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రభుత్వ ఉన్నత పాఠశాల శివనగర్‌లో ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఆశా దేవి, రమాదేవిల ఆధ్వర్యంలో కిషోర్ బాలికలకు పోషణ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఆశాదేవి మాట్లాడుతూ కిశోర బాలికలు ఈ వయసులో పోషకాహార లోపాలతో బాధపడుతుంటారని, అందుకే కేంద్ర ప్రభుత్వం పోషణ మాసం సందర్భంగా నెల రోజులపాటు అన్ని వర్గాల ప్రజలకు పోషకాల పట్ల అవగాహన కల్పించాలని అందులో భాగంగా పాఠశాలలోని మహిళా విద్యార్థులకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆశా దేవి మాట్లాడుతూ కిశోర బాలికలకు రక్తహీనత ప్రధాన సమస్యగా ఉంటుందని, దాన్ని అధిగమించడానికి తీసుకోవలసిన పోషకాలను తెలియజేశారు. అలాగే జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని, తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. మరొక సూపర్ వైజర్ రమాదేవి మాట్లాడుతూ ప్రతిరోజు పల్లి బెల్లం తినాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గందె్రవణ్ కుమార్ మాట్లాడుతూ సహజంగా పెరిగే వయసులో విద్యార్థులు పోషకాహార లోపాలతో బాధపడుతుంటారని, ఇలాంటి సమయంలో వారికి పోషకాహారం పట్ల సరైన అవగాహన కల్పించడం సంతోషకరమని, ఇందుకు ఐసీడీఎస్ సూపర్ వైజర్స్ కు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే, విద్యార్థులు ప్రతినిత్యం సరైన పోషకాహారాలను తీసుకోవాలని సూచించారు. కార్యక్రమ తదనంతరం విద్యార్థులు వచ్చే పోషకాహారం పట్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఇతర ఉపాధ్యాయులు, అంగన్వాడీలు రాజ సులోచన, వనజ, రమాదేవి, భాగ్యమ్మ, విజయలక్ష్మి, ఆశా వర్కర్ సుమిత్ర పాల్గొన్నారు.

# ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

## వోపా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్రీరామోజు నాగ రాజారావు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విశ్వబ్రాహ్మణ విద్యార్థినీ విద్యార్థులు ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలని వరంగల్ ఉమ్మడి జిల్లా విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (వోపా) అధ్యక్షుడు శ్రీరామోజు నాగరాజారావు కోరారు. ఈమేరకు హనుమకొండ రెడ్డికాలనీలోని అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో నాగరాజారావు మాట్లాడారు. వోపా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభా పురస్కారాలకు 2024వ సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విశ్వబ్రాహ్మణ విద్యార్థినీ విద్యార్థులు అర్హులన్నారు. ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని, గడువు తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులు పరిశీలించబడవని అన్నారు. వచ్చిన దరఖాస్తుల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన కొంత మందిని ఎంపిక చేస్తామని, ఎంపిక తుది నిర్ణయం కమిటీకే ఉంటుందని తెలిపారు. పురస్కారాల తేదీ, వేదిక త్వరలో తెలుపుతామన్నారు. దరఖాస్తుతో పాటు టెన్త్ మెమో, క్యాస్ట్, కండక్ట్ సర్టిఫికెట్ కాపీ జతచేసి గడువులోగా పంపాలని కోరారు. ప్రతిభా పురస్కాలతో పాటుగా నగదు పురస్కారం కూడా అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు 9440313745, 9390121399, 9550151292 నంబర్లలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతిభా పురస్కారాల కన్వీనర్ డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం భిక్షపతి, కోశాధికారి శ్రీరామోజు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

## కార్పొరేటర్ మరుపల్ల రవి



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ 40వ డివిజన్ లోని ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడానికి తాను శాయశక్తుల కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. ఇటీవల జరిగిన మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం ముందు ప్రజా నిరసన దీక్ష సందర్భంగా కమిషనర్ అశ్విని తానాజీ వాకడేకి ఇచ్చిన వినతిపత్రంపై ఆమె స్పందించి ఏఈ ముజామీల్ ను పరిశీలించమని ఆమె పంపినందున కార్పొరేటర్ మరుపల్ల రవితో కలిసి డివిజన్ లోని బీరన్న నగర్, రజక వాడ, డీకే నగర్, ప్రగతి నగర్, ఎల్లమ్మ తాళ్ల మండువా, మంకీ ఫుడ్ కోర్ట్, ఉప్పరోని కుంట, ముకుందా ఎస్టేట్ లలో పర్యటించి ఉర్సు హిందూ స్మశాన వాటిక, డీకే నగర్, కురుమ శ్మశాన వాటిక, ఉర్సు చెరువు శ్మశాన వాటికలు చాలా అధ్వానంగా ఉన్నాయని పరిశీలించారు. కొత్తగా వెలిసిన కాలనీలలో మురుగు కాలువలు రోడ్లు, మంచినీటి కోసం పైపులైన్లు డీకేనగర్ లో డ్రైనేజీ గ్రావెల్ రోడ్డు అవసరమని భావించి కమిషనర్ దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తానని ఏఈ ముజామిల్ తెలిపారు. వర్క్ ఇన్ స్పెక్టర్ గుమ్మడి సుధాకర్, స్థానికులు పూజారి విజయ్, బొల్లం యాకయ్య, కుండే రాజు, దాసరి రాజు, నవీన్, ఉల్లి కవిత, రజిత, పాపయ్య, మల్లయ్య, జవాన్ ప్రశాంత్, రంజిత్ లు ఉన్నారు.

# విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోపాల్




**వరంగల్ వాయిస్, పరకాల :** విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణిస్తు, పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని హనుమకొండ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఏ.గోపాల్ అన్నారు. శుక్రవారం పరకాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల్లో స్నేహపూరిత వాతావరణం పెంపొందించడానికి ఫ్రెషర్స్ డే వేడుకను నిర్వహించారు. ఈ కార్యమానికి కళాశాల ప్రిన్సిపాల్ కె.సంపత్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఏ.గోపాల్, పరకాల సీఐ క్రాంతి కుమార్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.సంతోష్ కుమార్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌస్ పాషాలు హాజరై, ప్రిన్సిపాల్ కె.సంపత్ కుమార్, అధ్యాపకులతో కలిసి సరస్వతీ మాతా చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఏ గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ, సంస్కారవంతంగా పెద్దల పట్ల గౌరవం కలిగి, లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. జన్మనిచ్చిన తల్లిదండ్రుల ఆశాయాలకు అణుగుణంగా ముందుకుసాగుతూ, చెడు అలవాట్లకు దూరంగా ఉండి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు. పరకాల సీఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు పునాది ఇంటర్మీడియట్ దశ అని, భవిష్యత్తులో మీరు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి అతి ముఖ్యమైనటువంటి ఇంటర్మీడియట్ స్థాయి విద్యను అధ్యాపకుల సలహాలు, సూచనలు పాటిస్తూ ముందుకు సాగాలన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కె సంపత్ కుమార్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు కాలంతో పోటీపడుతూ సాంకేతికను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రైవేటు జూనియర్ కళాశాలకు ధీటుగా తమ కళాశాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. అనంతరం చదువులో ప్రతిభ కనబరిచిన, రాష్ట్రంలో ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి, ఆధ్యాత్మిక, జానపద నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోషన్ మహాన్‌పై అవగాహన



**వరంగల్ వాయిస్, మరిపెడ :** మరిపెడ ఉన్నత పాఠశాలలో జాతీయ పోషణ మాసంలో భాగంగా పాఠశాలలోని కౌమార బాలికలకు మరిపెడ మండల సూపర్ వైజర్ రాజ్యలక్ష్మి పౌష్టికాహారం మీద అవగాహన కర్పించారు. పోషకాహారం, శుద్ధమైన తాగునీరు, పరిశుభ్రత గురించి చెప్పారు. తరువాత జన చైతన్యం ద్వారా సోదరీ సోదరులంతా సంపూర్ణ ఆరోగ్యవంతులను చేయడానికి తమ వంతు కృషి చేస్తామని పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. మరిపెడ హైస్కూల్ పోషన్ మహాన్ అవగాహన కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు అనంతరావు, సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్ బయగాని, నెహ్రూ, ప్రకాష్, రమేష్‌రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదా బేగం, సురేష్, బాబూరావు, రాజకుమారి, సుధా, మంజుశ్రీ, పద్మ, విద్యార్థులు, అంగన్వాడీ టీచర్లు పుష్ప, శ్రీలత, సునీత, పద్మ పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల స్థాయి కాంప్లెక్స్ సమావేశం



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండల కేంద్రంలోని స్థానిక జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో ప్రాథమిక పాఠశాల స్థాయి కాంప్లెక్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుజన్ తేజ మాట్లాడుతూ జాతీయస్థాయిలో నిర్వహించే నేషనల్ అచీవ్ మెంట్ సర్వే పరీక్ష కోసం మూడు, 6, 9 తరగతుల విద్యార్థులను సిద్ధం చేయాలని మన రాష్ట్ర ర్యాంకు మెరుగుపరచాలని ఉపాధ్యాయులను కోరారు. ఎఫ్‌ఎల్‌ఎన్ కార్యక్రమాన్ని పక్కాగా పాటించి బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ, మండల్ నోడల్ అధికారి జి లింగారెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు, స్టేట్ రిసోర్స్ పర్సన్ ఏవీఆర్ చార్యులు, రిసోర్స్ పర్సన్స్ శ్రీధర్, ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బింగి సారంగపాణి మృతి

## పలు పార్టీల నాయకుల సంతాపం



**వరగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని 21వ డివిజన్ తారకరామా వీధి ఎల్బీనగర్ లో 19న రాత్రి తెలంగాణ ఉద్యమకారుడు బింగి సారంగపాణి అనారోగ్యంతో మృతిచెందారు. బింగి సారంగ పాణి 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరి బండారి నాగభూషణం శిష్యరికంలో పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. వీరు 25వ డివిజన్ లో మున్సిపాలిటీ ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో ఓడిపోవడం జరిగింది. ప్రత్యేక రాష్ట్రం కోసం టీఆర్ఎస్ పార్టీని స్థాపించిన కేసీఆర్ నాయకత్వంలో పార్టీలో చేరి పలు ఉద్యమాలలో పాల్గొన్నారు. 2001లో టీఆర్ఎస్ పార్టీ అర్బన్ జిల్లా కార్యదర్శిగా, 2003లో టీఆర్ఎస్ పార్టీ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పలు పదవులు నిర్వహించారు. వీరికి భార్య సరోజన, ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరి పార్థిహదేహానికి బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, బీజేపీ నాయకులు ఆకెన వెంకటేశ్వర్లు, 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అచ్చ విద్యాసాగర్, తెలంగాణ ఉద్యమకారులు కొడారి రవి, రాంపల్లి శ్రీనివాస్, బొలిశెట్టి అశోక్, గాదె ప్రభాకర్, పెరుమాళ్ళ లక్ష్మణ్ నివాళులు అర్పించారు.

# నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలతో పాటు ఇండ్లు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలతో పాటు ఇండ్లు ఇస్తామని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు హామీ ఇచ్చారు. శుక్రవారం ఖమ్మం వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణలో భాగంగా అణువోజు వెంకన్న, వరంగల్ జిల్లా అధ్యక్షులు గడ్డం సుధాకర్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పాలాటి రాజు దమ్మన్నపేట ఆధ్వర్యంలో కొండా మురళీధర్ రావును కలిశారు. ఈ సందర్భంగా కొండ మురళీధర్ రావు మాట్లాడుతూ కళాకారులకు కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లకాలం అందుబాటులో ఉంటారని, కళాకారులకు ఉద్యోగాలతో పాటు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ప్రత్యేకంగా కళాకారుల కాలనీ ఏర్పాటు చేస్తానని తెలియజేశారు. అందులో భాగంగానే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కళాకారులు ముందుండి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ కుమార్ అగస్తిన్, వెన్నెల వెంకటేష్, మడిపల్లి కట్టయ్య, పోలేపాక యాదగిరి, ప్రసాద్, అంకుస్, రాజు, బిర్రు సురేందర్, కూనమల్ల నరసింహస్వామి, కృష్ణ, సుధమల్ల, అశోక్, ఏంటి చెప్ర్యాల ప్రశాంత్, సుహాసిని, రజిత తదితరులు పాల్గొన్నారు. .

# మా సమస్యలు తీర్చండి

## ఎంపీడీవోకు పంచాయతీ కార్యదర్శుల వినతి



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** గ్రామ పంచాయతీలలో నిధుల కొరతతో పాటు పనిభారం ఎక్కువగా ఉండడంతో మానసికంగా సతమతమై పోతున్నామని పర్వతగిరి మండలంలోని పలు గ్రామాల కార్యదర్శులు శుక్రవారం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. గ్రామపంచాయతీలలో నిధుల కొరత ఉండడం చేత తమ జేబులో నుంచి డబ్బులు వెచ్చించి గ్రామానికి వినియోగిస్తున్నామని తద్వారా ఆర్థిక సమస్యలు ఏర్పడుతున్నాయని పంచాయతీ కార్యదర్శులు వాపోయారు. ఇంతకు ముందు చేసిన పనులకు బిల్లులు రాకపోగా పండుగలకు, శానిటేషన్ పనులకు గాను తమ జేబులో నుంచి డబ్బులు వెచ్చించాల్సి వస్తుందని, తద్వారా కుటుంబ పోషణ భారం గా తయారైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చొరవ తీసుకొని గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలని తద్వారా పంచాయతీ కార్యదర్శుల సమస్యలను తీర్చాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడు మహమ్మద్ మోయిన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సదానందం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఐఐహెచ్‌టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు హర్షణీయం



**వరంగల్ వాయిస్, పాలకుర్తి :** శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ, పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం సమావేశం పట్టణ అధ్యక్షుడు చిలుకమారి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్, మండల పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమేష్ ముఖ్య సలహాదారులు కాటబత్తిని రమేష్ లు పాల్గొని మాట్లాడుతూ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్, టెక్స్ టైల్ (ఐఐహెచ్ టీ) ప్రభుత్వ సంస్థలు దేశంలో ఒరిస్సా, తమిళనాడు రాష్ట్రాల్లో మాత్రమే ఉన్నాయని, ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో హ్యాండ్లూమ్, టెక్స్ టైల్ కు ప్రాధాన్యం ఇస్తూ ఐఐహెచ్ టీని ఏర్పాటు చేయడం ద్వారా చేనేత వస్త్ర పరిశ్రమ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్, టెక్స్ టైల్ సంస్థకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పద్మశాలి యావత్ లోకం తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చిదురాల మార్కండేయ, ఉపాధ్యక్షుడు పెనుగొండ వెంకటేశ్వర్లు, వరప్రసాద్, చిలకమారి ఉప్పలయ్య, చిలుకమారి సోమేశ్వర్, శ్రీధర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎదిగే నాయకుడిని చూసి విమర్శలు

## టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందిరా



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై బీజేపీ నేతలు చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యలను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సింగపురం ఇందిరా తీవ్రంగా మండిపడ్డారు. రాహుల్ గాంధీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బీజేపీ నేతలు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎదుగుతున్న యువ నాయకుడిపై బీజేపీ శ్రేణులు చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మే పరిస్థితిలో దేశ ప్రజలు లేరని అన్నారు. బీజేపీ నేతలు ఇంత దారుణంగా కామెంట్స్ చేస్తున్న మోదీ, అమిత్ షాలు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా వారి డైరెక్షన్ లోనే జరుగుతుందన్నారు. ఈ దుర్మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, వారి ద్వేషపూరిత మాటలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దేశానికి స్వతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ, త్యాగాలు చేసింది కాంగ్రెస్ పార్టీ, అన్ని కులాలను మతాలను సమానంగా చూసింది కాంగ్రెస్ పార్టీ, ప్రజల హక్కుల కోసం పోరాటం చేసింది కాంగ్రెస్ పార్టీ, ఇలాంటి కాంగ్రెస్ పార్టీ గురించి నీచంగా బీజేపీ మాట్లాడుతుందని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ పేరు ఉచ్చరించే హక్కు బీజేపీకి లేదని.. బీజేపీ అంటేనే మతతత్వ పార్టీ అని మండిపడ్డారు. మత పిచ్చి గల బీజేపీ మతాల మధ్య చిచ్చు పెట్టాలనే ఆలోచనలతో రాహుల్ గాంధీపై అసత్య ప్రచారాలను నెలకొల్పుతోందని మండిపడ్డారు. బీజేపీ నేతలు వెంటనే రాహుల్ గాంధీకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

వరంగల్ వాయిస్ సినిమా
శుక్రవారం 20 సెప్టెంబర్ 2024




## ప్రత్యేక షోలకు అనుమతి ?



ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'దేవర'. జాన్వీకపూర్ కథానాయిక. రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకురానున్న ఈ మూవీ 'దేవర: పార్ట్`1' సెప్టెంబరు 27న విడుదలకు సిద్ధమైంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం ఎన్టీఆర్ అభిమానులకు శుభవార్త చెప్పబోతోంది. 'దేవర' స్పెషల్ షోలకు అనుమతి ఇచ్చినట్లు సమాచారం. అగ్ర కథానాయకుల సినిమాల విడుదల సమయంలో ప్రీమియర్ షోలను ప్రదర్శిస్తుంటారు. అంతేకాదు, మొదటివారం టికెట్ ధరలపెంపునకు ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. 'దేవర' చిత్ర బృందం తెలంగాణ ప్రభుత్వాన్ని కలిసి స్పెషల్ షోలు, టికెట్ధరల పెంపునకు అనుమతివ్వాలని కోరగా, అందుకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన ప్రభుత్వం జీవోను విడుదల చేయనున్నారు. తొలిరోజు అర్ధరాత్రి 1గంట షోకు అనుమతివ్వడంతో పాటు, రోజూ ఆరు ఆటలను 14 రోజుల పాటు ప్రదర్శించేందుకు కూడా ఓకే చెప్పారట. సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో రూ.50, మల్టీప్లెక్స్‌ల్లో రూ.100 పెంపునకు అనుమతి కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడనుంది.

## థగ్‌లైఫ్... షూటింగ్ పార్ట్ పూర్తి

ఉలగనాయగన్ కమల్‌హాసన్ కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం 'థగ్ లైఫ్'. లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం డైరెక్షన్‌లో వస్తోన్న థగ్ లైఫ్‌లో ఐశ్వర్యలక్ష్మి, త్రిష, ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. కోలీవుడ్ స్టార్ యాక్టర్ శింబు కీలక పాత్రలో నటిస్తుండగా.. గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, జయం రవి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నేటితో థగ్ లైఫ్ షూటింగ్ పూర్తయింది. అంతేకాదు ఈ మూవీ డిజిటల్ రైట్స్ రూ. 149.7 కోట్లకు అమ్ముడుపోయాయి. ఈ మొత్తం కోలీవుడ్ సినీ చరిత్రలోనే అత్యధికం కావడం విశేషం. థగ్ లైఫ్ చిత్రాన్ని 2025 వేసవి కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కమల్ హాసన్ క్రేజ్ ఎలా రేంజ్‌లో ఉందో తాజా వార్త మరోసారి చెప్పకనే చెబుతోంది. కొత్త ఆరంభ సమయం.. కొత్త థగ్ కు స్వాగతం పలికే సమయం.. అంటూ మేకర్స్ షేర్ చేసిన శింబు వీడియో ఇప్పటికే నెట్టింటిని షేక్ చేస్తోంది. ఈ మూవీకి ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని కమల్ హాసన్`ఉదయనిధి స్టాలిన్ సమర్పణలో రాజ్‌కమల్ ఫిలిం ఇంటర్నేషనల్, రెడ్ జియాంట్ మూవీస్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై కమల్ హాసన్`ఆర్ మహేంద్రన్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.




## ఓటీటీలోకి మారుతీనగర్ సుబ్రమణ్యం



రావు రమేశ్ ప్రధాన పాత్రలో రూపొందిన 'మారుతీనగర్ సుబ్రమణ్యం' సినిమా నెల రోజుల్లోపే డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. ఇంద్రజ , అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి, హర్షవర్ధన్, అన్నపూర్ణమ్మ, ప్రవీణ్, అజయ్ ఇతర పాత్రల్లో నటించగా లక్షణ్ కార్య దర్శకత్వం వహించాడు. ప్రముఖ క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ భార్య తబిత ఈ చిత్రానికి సమర్పకురాలిగా వ్యవహరించింది. ఆగస్టు 23న థియేటర్లలోకి వచ్చిన ఈ మూవీ అద్భుతమైన టాక్‌తో మంచి విజయం సాధించింది. సడన్‌గా ఓ రోజు అనుకోకుండా సుబ్రమణ్యం అకౌంట్‌లో రూ.10 లక్షల డబ్బు జమ కావడంతో ఎగిరి గంతేస్తారు. తొందరలో తమ జల్సాల కోసం తండ్రీ కొడుకులిద్దరు ఆ డబ్బును ఖర్చు చేస్తారు. ఈ క్రమంలో అసలు విషయం తెలిసి ఏం చేశారు, ఇంతకీ ఆ డబ్బు ఎవరిది? వారి అకౌంట్‌లో ఎందుకు పడిరది, అర్జున్, కాంచనల ప్రేమ విజయవంతం అయిందా ? సుబ్రమణ్యం ప్రభుత్వ ఉద్యోగం పరిస్థితి ఏమైందన్నదే కథ.




## హరిహరవీరమల్లు కోసం పవన్ అడుగులు

### రెగ్యులర్ షూటింగ్ ఓకే

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందుతున్న పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ 'హరి హర వీరమల్లు'. రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. తొలి భాగానికి సంబంధించి చిత్రీకరణ ముగింపు దశకు చేరుకుంది. ఏడాదిగా పవన్ రాజకీయాల్లో బిజీగా ఉండటంతో ఈ సినిమా మిగిలిన చిత్రీకరణ వాయిదా పడుతూ వస్తోంది. పవన్ పాత్రకు సంబంధించి 20 రోజుల షూట్ మాత్రమే మిగిలిఉంది. దీంతో తన సన్నివేశాలను పూర్తి చేసేందుకు పవన్‌కల్యాణ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రిగా తీరిక లేకుండా ఉన్న ఆయన సినిమా షూటింగ్‌కు తాజాగా సమయాన్ని కేటాయించారు. ఈనెల 23న విజయవాడలో 'హరిహర వీరమల్లు' కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఇందులో పవన్ సహా కీలక నటీనటులు పాల్గొంటారు. హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్ నిక్ పాల్ ఆధ్వర్యంలో భారీ యాక్షన్ సన్నివేశాలు షూట్ చేయనున్నారు. జ్యోతికృష్ణ దర్శకత్వంలో పాన్ ఇండియాగా తెరకెక్కనున్న ఈ మూవీ ఈ ఏడాది చివరికి ప్రేక్షకుల ముందుకురానుంది. షూటింగ్ కోసం విజయవాడ పరిసర ప్రాంతాల్లో బ్లూమ్యాట్ సెట్‌ను సిద్ధం చేశారు. అందులోనే దర్శకుడు జ్యోతికృష్ణ ముఖ్య తారాగణంపై కొన్ని కీలక సన్నివేశాల చిత్రీకరణ చేస్తున్నారు. మరో మూడు రోజుల్లో పవన్ కూడా సెట్‌లో అడుగుపెట్టనున్నారు. దీనికి తగ్గట్లుగానే మరోవైపు నిర్మాణానంతర పనుల్ని చకచకా పూర్తి చేస్తున్నారు. రెండు భాగాలుగా రానున్న ఈ మూవీ తొలిభాగం 'హరి హర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

శుక్రవారం, సెప్టెంబర్ 20, 2024

# బాల వికాస సేవలు అభినందనీయం

### కాజీపేటలో నేషనల్ లెవల్ వర్క్ షాప్

### ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ కడియం కావ్య




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బాలవికాస సంస్థ ప్రజల సహకారంతో చేపట్టే కార్యక్రమాలు పేద ప్రజల జీవన ప్రమాణాలలో గణనీయమైన అభివృద్ధికి దోహదపడుతున్నాయని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు. బాల వికాస ఆధ్వర్యంలో కాజీపేట ఫాతిమానగర్ లోని పీపుల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన నేషనల్ లెవల్ వర్క్ షాప్ సీఎస్ ఆర్ పార్ట్నర్ షిప్ కార్యక్రమానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే కార్యక్రమాలు అద్భుత ఫలితాలను ఇస్తున్నాయని తెలిపారు. సెంట్రల్ సోషల్ రెస్పాన్స్ బుల్ (సీఎస్ఆర్) ప్రోగ్రాంలో భాగంగా వివిధ రాష్ట్రాల ఎన్జీఓల ప్రతినిధులతో చేపట్టిన కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఆర్ఓ ప్లాంట్ల ద్వారా తాగునీరు అందించడం, వాటర్ ట్యాంక్ ల నిర్మాణం, మూఢ నమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, వితంతువులు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించడం, మహిళా సాధికారత వంటి కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తినిస్తాయని అన్నారు. 45 ఏళ్లుగా బాల వికాస సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు అభినదనీయమని వెల్లడించారు. బాల వికాస చేపట్టిన కార్యక్రమాలను ప్రభుత్వం సైతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం చేపడుతున్నాయంటేనే అర్థం అవుతుందనీ అన్నారు. కడియం ఫౌండేషన్ ద్వారా మహిళలకు, గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్స్, విద్యార్థినిలకు హైజినిక్ కిట్స్ తో పాటు విద్యా, వైద్య పరంగా అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బాల వికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి, ప్రోగ్రాం డైరెక్టర్ సునీతా రెడ్డి, వివిధ ఎన్జీఓల ప్రతినిధులు పాల్గొన్నారు.

# త్వరలో కేటీఆర్ వరంగల్ పర్యటన



### బీసీ డిక్లరేషన్ అమలు కోసం పోరాటం

### పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అతి త్వరలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వరంగల్ నగరంలో పర్యటించనున్నారని సమాచారం. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టేందుకు ఈ పర్యటన ఉండనుంది. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు కోసం పోరాడుదామని మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు తెలిపినట్లు తెలుస్తోంది. కేటీఆర్ తో ప్రత్యేకంగా సమావేశం అయిన మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, కార్పొరేటర్ రంజిత్ రావు, శ్రీనివాస్ లకు ఈ విషయంపై స్పష్టతను ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారితో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగడుదామన్నారు. మరీ ముఖ్యంగా రైతు రుణ మాఫీ, రైతు బంధు పూర్తి స్థాయిలో అమలు చేసేంత వరకు కలిసి కట్టుగా రైతుల పక్షాన పోరాడుదామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు కోసం పోరాడుదామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే వరకు కొట్లాడుదామని అన్నారు. బీసీ కుల గణన అమలు కోసం ఐక్యంగా పోరాడుదామని తెలిపారు. అతి త్వరలో వరంగల్ పర్యటిస్తానని, పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశమవుతానని అన్నారు.

# ఎంజీఎంకు అత్యాధునిక పరికరాలు

### అందించేందకు ముందుకొచ్చిన పవర్ గ్రిడ్ కార్పొరేషన్

### నివేదికలు సమర్పించాలని ఆదేశించిన కలెక్టర్



**వరంగల్ వాయిస్, వరంగల్:** ఎంజీఎం ఆస్పత్రిలో అత్యాధునతమైన పరికరాలు అందించుటకు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ముందుకు వచ్చిందని జిల్లా కలెక్టర్ సత్య శారద తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎంజీఎం సూపరిండెంట్ మురళీ, ఆర్ఎంవో మురళీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ డీజీఎం సమ్మయ్యలతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పలు అంశాలపై సమీక్షించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో సీఎస్ఆర్ పనుల కింద వైద్య పరికరాల సరఫరా చేయుటకు పవర్ గ్రీడ్ ముందుకు వచ్చిందని, అందుకు జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు. ఇందులో భాగంగా ఎంజీఎం ఆసుపత్రిలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం కలిగిన కావలసిన పరికరాల వివరాల నివేదికలు సమర్పించవలసిందిగా ఎంజీఎం సుపరిండెంట్ మురళీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ, వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, పవర్ గిడ్ జూనియర్ ఇంజినీర్ సీహెచ్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పోతన ట్రాన్స్ ఫర్ స్టేషన్ అందుబాటులోకి రావాలి

**వరంగల్ వాయిస్, బల్దియా :** పోతన ట్రాన్స్ ఫర్ స్టేషన్ తక్షణమే అందుబాటులోకి రావాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్, వాహనాల ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ అధికారులు, శానిటరీ ఇన్ స్పెక్టర్లతో జరిగిన సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సానిటేషన్ నిర్వహణ సంబంధిత వాహనాలు మరమ్మతుల కోసం వస్తే వెంటనే రిపేర్లు పూర్తి చేయించాలని అన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్, శానిటేషన్ ప్రక్రియలో జాప్యం లేకుండా చూడాలని, అధికారులు సమన్వయంతో సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ నిర్వహణ ప్రక్రియలో ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు. అన్ని డివిజన్లలో సానిటేషన్ మెరుగుపడడానికి సిబ్బంది అధికారులు సమష్టిగా పని చేయాలని ఈ సందర్భంగా మేయర్ అన్నారు. నయీంనగర్ బ్రిడ్జి , సుందరీకరణలో భాగంగా వర్టికల్ గార్డెన్స్, తగినంత లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఇంచార్జి ఎస్ఈ రాజయ్య, హెచ్ఓ రమేష్, ఈఈ మహేందర్, శానిటరీ సూపర్ వైజర్ భాస్కర్, ఏఈలు పాల్గొన్నారు.

# కనీస ప్రమాణాలు పాటించాలి

### 23 నుంచి 28 వరకు సంరక్షణ కేంద్రాల తనిఖీ

### అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాలు (చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్) కనీస ప్రమాణాలు పాటించాలనీ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఏ వెంకట రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరెట్ మినీకాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఇన్ స్పెక్షన్ కమిటీ, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం జిల్లా సంక్షేమ అధికారి బి.రాజమణి అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా హాజరైన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు ఆశ్రయం పొందుతున్న బాల బాలికలకు వసతి, భోజనం, విద్యా, వైద్యంతో పాటు సరైన వసతులు కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోబోయే చర్యల గురించి వివిధ శాఖల టోల్ ఫ్రీ నంబర్లను డిస్ ప్లే చేయాలని సూచించారు. ఈ నెల 23 నుంచి 28 వరకు జిల్లాలోని ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను అదనపు కలెక్టర్, ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ చేయనున్నట్లు తెలియజేశారు. . ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సందసాని రాజేంద్ర ప్రసాద్, జిల్లా బాలల పరిరక్షణ ఇంచార్జి అధికారి ఎస్.ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం.మౌనిక, శిశు గృహ మేనేజర్ డి.నగేష్, జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, సోషల్ వర్కర్లు జి సునీత, ఎస్ చైతన్య, కౌన్సిలర్ మాధవి, ఓఆర్ డబ్ల్యూ పీ విజయ్ కుమార్, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల టెండర్లలో అక్రమాలు

### అక్రమాలపై విచారణ జరిపించాలి

### ఆర్సీఓ రాజకుమార్ కు డీవైఎఫ్ఐ వినతి

**వరంగల్ వాయిస్, హనుమకొండ:** మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాల్లో ప్రొవిజినల్ టెండర్లలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి, జిల్లా సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి, న్యూ శాయంపేటలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాల వరంగల్ రీజినల్ కార్యాలయంలో ఆర్సీఓ రాజకుమార్ కు వినతిపత్రం అందజేశారు. గురుకులంలో విద్యార్థులకు సరఫరా చేసే ప్రొవిజినల్ టెండర్లు అనేక అక్రమాలు జరిగాయని, కొంతమంది బడా కాంట్రాక్టర్లకే గత కొన్ని సంవత్సరాలు కాంట్రాక్టు రావడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన వస్తువులను అందించకుండా నాసిరకమైన వస్తువులను అందించడం వల్ల అనారోగ్యాలకు గురవుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకుండా పోయిందని, ప్రొవిజినల్ తో పాటు కూరగాయల టెండర్ల కూడా నాణ్యత లేనివి అందిస్తున్నారని, చికెన్, మటన్ గుడ్ల పరిమాణం పాటించడం లేదన్నారు. కాంట్రాక్టర్లు విద్యార్థుల కడుపును కొడుతున్నారని, ప్రభుత్వం నాణ్యమైన వస్తువులను సరఫరా చేయమని చెప్తుంటే, వాళ్లు మాత్రం నాసిరకమైన వస్తువులను అందిస్తూ దోచుకుంటున్నారని దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.